# పదవులను విసిరేసి.. ప్రణాళికలకు రూపకల్పన చేసి

**సెప్టెంబర్ 23 తరువాయి**

**26. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. జలదృశ్యం 1997 నుంచి తెలంగాణ ఐక్యవేదికకు కార్యాలయంగా ఉంది
2. తెలంగాణ రాష్ట్ర సమితి టీఆర్ఎస్‌ను 2002లో స్థాపించారు. ఈ పార్టీ ఆవిర్భావం కొండాలక్ష్మణ్ బాపూజీ నివాసం జలదృశ్యంలో జరిగింది.

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : ఎ**

**వివరణ :** 2001, ఏప్రిల్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిందిగా ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. 2001, ఏప్రిల్ 14న మెదక్ జిల్లాలోని సిద్దిపేటలో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుపై మొదటిసారి కేసీఆర్ స్పందించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు పంచాయతీ ఎన్నికలు జరపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇదే మంచి సమయం అని గ్రహించిన కేసీఆర్ డిప్యూటీ స్పీకర్ పదవికి, ఎమ్మెల్యే పదవికి, తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే ఏకైక ఎజెండాగా 2001, ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించారు. ఈ పార్టీ ఆవిర్భావం కొండాలక్ష్మణ్ బాపూజీ నివాసం జలదృశ్యంలో జరిగింది. ఈ జలదృశ్యం 1997 నుంచి తెలంగాణ ఐక్యవేదికకు కార్యాలయంగా ఉంది.

**27. చంద్రబాబు జేఎం గిర్‌గ్లానీ అధ్యక్షతన ఏకసభ్య కమిటీని ఏ సంవత్సరంలో నియమించాడు?**
ఎ) 2001 బి) 2002
సి) 2003 డి) 2004

**జవాబు : ఎ**

**వివరణ :**
తెలంగాణ వ్యాప్తంగా టీఆర్ఎస్‌ను బలోపేతం చేయడం కోసం కేసీఆర్ చర్యలు చేపట్టారు. తెలుగుదేశం పార్టీ ఉన్న నాయకులు జీ విజయ రామారావు, సురేందర్ రెడ్డి, నాయిని నర్సింహా రెడ్డి, సిరికొండ మధుసూదనాచారి, కెప్టెన్ లక్ష్మీ కాంతారావు మొదలైన నాయకులు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2001, నవంబర్ 17న టీఆర్ఎస్ పార్టీని తెలంగాణ వ్యాప్తంగా విస్తరించడానికి ఖమ్మంలో ప్రజాగర్జన సభను గోపీనాథ్ అధ్యక్షతన నిర్వహించారు.

**29. ఎవరి ఆహ్వానం మేరకు దేశ రాజధాని ఢిల్లీలోని రాంలీలా మైదానంలో భారీ బహిరంగ సభను నిర్వహించాలని టీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది?**
ఎ) రామ్ విలాస్ పాశ్వాన్
బి) సుష్మాస్వరాజ్
సి) జయశంకర్
డి) కోదండరాం

**జవాబు : ఎ**

**వివరణ :** రామ్ విలాస్ పాశ్వాన్ ఆహ్వానం మేరకు దేశ రాజధాని ఢిల్లీలోని రాంలీలా మైదానంలో భారీ బహిరంగ సభను నిర్వహించాలని టీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. సుమారు 1000 కార్లతో 10 జిల్లాలోని ముఖ్య నేతలతో, కార్యకర్తలతో ఫలక్‌నూమా ప్యాలెస్ నుంచి రోడ్డు మార్గంలో 2003, మార్చి 27న ర్యాలీగా బయలుదేరి ఢిల్లీ వెళ్లారు. ఈ సభా స్థలిలో వారికి రాంవిలాస్ పాశ్వాన్ ఆహ్వానం పలికారు.

**30. వరంగల్ జైత్రయాత్ర అఖండ విజయాన్ని సాధించడంతో సోనియా గాంధీ తెలంగాణలో టీఆర్ఎస్ పార్టీ ప్రజాదరణ ఏవిధంగా ఉందో తెలుసుకోడానికి ఎవరిని తెలంగాణకు పంపింది?**
ఎ) ఎస్ ఎం కృష్ణ బి) రాం ప్రసాద్
సి) శ్రీకృష్ణ డి) జేఎం మూర్తి

**జవాబు : ఎ**

**వివరణ :** వరంగల్ జైత్రయాత్ర అఖండ విజయాన్ని సాధించడానికి సోనియాగాంధీ తెలంగాణలో టీఆర్ఎస్ పార్టీ ప్రజాదరణ ఏవిధంగా ఉందో తెలుసుకోడానికి ఎస్ఎం కృష్ణని తెలంగాణకు పంపింది.

**31. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం రాజోలిబండ మల్లింపు పథకం ఎడమకాలువపై కేసీఆర్ మొదటి పాదయాత్ర చేశాడు
2. నాగార్జునసాగర్ ఎడుమకాలువ సమస్యల పరిష్కారం కోసం కోదాడ నుంచి హాలియా వరకు కేసీఆర్ రెండో పాదయాత్ర చేశాడు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ –** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం రాజోలిబండ మల్లింపు పథకం ఎడమకాలువపై కేసీఆర్ మొదట పాదయాత్ర చేశారు. నాగార్జున సాగర్ ఎడమకాలువ సమస్యల పరిష్కారం కోసం కోదాడ నుంచి హాలియా వరకు కేసీఆర్ రెండో పాదయాత్ర చేశాడు.

**32. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. తెలంగాణ ప్రజల భావోద్వేగాలు మాకు తెలుసు, వాటిని మేము గౌరవిస్తాం అని సోనియాగాంధీ ప్రకటన
2. ప్రొ. జయశంకర్‌పై వివరాలను తన తెలంగాణ రాష్ట్రంపై విస్తృత అంగీకారం నిజానిజాలు అనే పుస్తకంలో పేర్కొన్నారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ –** తెలంగాణ ప్రజల భావోద్వేగాలు మాకు తెలుసు, వాటిని మేం గౌరవిస్తాం అని సోనియాగాంధీ ప్రకటన. ప్రొ. జయశంకర్‌పై వివరాలను తన తెలంగాణ రాష్ట్రంపై విస్తృత అంగీకారం నిజానిజాలు అనే పుస్తకంలో పేర్కొన్నారు.

**33. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 2008, ఆగస్టు 27న నిజాం కళాశాల గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించి నవ తెలంగాణ ప్రజాపార్టీని అధికారికంగా స్థాపించారు
2. నవ తెలంగాణ ప్రజాపార్టీ జెండా – పాల పిట్ట రంగు జెండా, ఈ జెండా తెలంగాణ పటంలో పుస్తకం, కాగడా, నాగలి, పారా గుర్తులు ఉన్నాయి

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ –** 2008, ఆగస్టు 27న నిజాం కళాశాల గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించి నవ తెలంగాణ ప్రజాపార్టీని అధికారకంగా స్థాపించారు. పార్టీ జెండా – పాలపిట్ట రంగు జెండా ఈ జెండాలో తెలంగాణ పటంలో పుస్తకం, కాగడ, నాగలి, పార గుర్తులు ఉన్నాయి.

**34. 2009, ఫిబ్రవరి 12న తెలంగాణ డిమాండ్ అంశంపై రోశయ్య కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు రాజశేఖర్ రెడ్డి ప్రకటించాడు.**
1. ఆంధ్రప్రాంత సభ్యులు కొణతాల రామకృష్ణ, పద్మరాజు, షేక్ హుస్సేన్
2. తెలంగాణ ప్రాంత సభ్యులు గీతారెడ్డి, ఉత్తం కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి, అక్బరుద్దీన్ ఓవైసీ

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : ఎ**

**వివరణ –**
రోశయ్య కమిటీ : 2009, ఫిబ్రవరి 12న తెలంగాణ డిమాండ్ అంశంపై రోశయ్య కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు రాజశేఖర్‌రెడ్డి ప్రకటించాడు.
**ఆంధ్రప్రాంత సభ్యులు**
1. కొణతాల రామకృష్ణ
2. పద్మరాజు 3. షేక్ హుస్సేన్
**తెలంగాణ ప్రాంత సభ్యులు**
1. గీతారెడ్డి
2. ఉత్తం కుమార్ రెడ్డి
3. శ్రీధర్ బాబు
4. అక్బరుద్దీన్ ఓవైసీ
ఈ కమిటీ విధివిధానాలు 2009, మార్చి 4న ప్రకటించారు. రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో ఉన్న ప్రత్యేక డిమాండ్లను పరిశీలించడం, తెలంగాణ ఏర్పాటు వల్ల మైనారిటీల భయాందోళనలను పరిశీలించడం, తెలంగాణ ఏర్పాటైతే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌కు ప్రణాళిక రూపకల్పన చేయడం ఈ కమిటీ ముఖ్య విధి.

**35. టీడీపీ పార్టీ తెలంగాణకు అనుకూలంగా ప్రణబ్ ముఖర్జీ కమిటీకి లేఖ ఏ సంవత్సరంలో సమర్పించింది?**
ఎ) 2008 బి) 2009
సి) 2007 డి) 2010

**జవాబు : ఎ**

**వివరణ :**
రజకీయ చతురుడైన చంద్రబాబు కాంగ్రెస్‌ను ఎన్నికల్లో ఒంటరిగా ఎదుర్కొనే సత్తా ఏ పార్టీకి లేదని గ్రహించి మిగతా పార్టీలు టీఆర్ఎస్, సీపీఎం, సీపీఐలతో 2009, జనవరి 31న పొత్తు కుదుర్చుకుని మహాకూటమిని ఏర్పాటు చేశారు. చిరంజీవి ముఖ్యమంత్రి పదవికి తనతో పోటీకి వస్తాడని ప్రజారాజ్యం పార్టీని మహాకూటమిలోకి రానివ్వలేదు. 2005లో ఏర్పడిన ప్రణబ్ ముఖర్జీ కమిటీకి మొదల్లో టీడీపీ అభిప్రాయాన్ని తెలుపకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల టీడీపీలో ముఖ్యనేత దేవేందర్ గౌడ్ టీడీపీకి రాజీనామా చేశాడు. 2008, అక్టోబర్ 18న టీడీపీ పార్టీ తెలంగాణకు అనుకూలంగా ప్రణబ్ ముఖర్జీ కమిటీకి లేఖ ఇచ్చింది.

**36. 2009 ఎన్నికల మేనిఫెస్టో తెలంగాణ పార్టీ లక్ష్యాలు సంబంధించి కింది వాక్యాలను పరిశీలించండి.**
1. కాంగ్రెస్ – తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటాం
2. టీడీపీ – ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమిస్తాం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సహకరిస్తాం
3. బీజేపీ – కేంద్రం బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే 90 రోజుల్లో రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తాం
4. ప్రజారాజ్యం – సామాజిక తెలంగాణ

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 3 సరైనది డి) 1, 2, 4 సరైనవి

**జవాబు – డి**

**వివరణ : 2009 ఎన్నికల మేనిఫెస్టోలో..**
కాంగ్రెస్ : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటాం
టీడీపీ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమిస్తాం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సహకరిస్తాం
బీజేపీ : కేంద్రం బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే 100 రోజుల్లో రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తాం
ప్రజారాజ్యం : సామాజిక తెలంగాణ

గ్రూప్స్ ప్రత్యేకం
తెలంగాణ చరిత్ర

**దొమ్మటి తిరుపతి**
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్

## విద్య, ఉద్యోగ సమాచారం

### ఎన్‌టీపీసీలో డిప్యూటీ మేనేజర్ ఖాళీలు...

**నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌టీపీసీ) న్యూఢిల్లీలో డిప్యూటీ మేనేజర్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 250
- **విభాగాలు:** ఎలక్ట్రికల్, మెకానికల్, సీ అండ్ ఐ, సివిల్
- **అర్హతలు:** సంబంధిత విభాగంలో బీఈ/బీటెక్ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** సెప్టెంబర్ 28
- **వెబ్‌సైట్:** https://ntpc.co.in

### డీఆర్‌డీవోలో...

**హైదరాబాద్‌లోని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో)కు చెందిన సెంటర్ ఫర్ హై ఎనర్జీ సిస్టమ్స్ అండ్ సైన్సెస్ (చెస్) కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.**

- **మొత్తం ఖాళీలు:** 8
- **పోస్టులు:** రీసెర్చ్ అసోసియేట్, జూనియర్ రీసెర్చ్ ఫెలో
- **ఎంపిక:** విద్యార్హత, షార్ట్‌లిస్ట్, ఇంటర్వ్యూ, పని అనుభవం తదితరాల ఆధారంగా
- **దరఖాస్తు:** ఈమెయిల్ ద్వారా
- **చివరి తేదీ:** సెప్టెంబర్ 29
- **వెబ్‌సైట్:** https://www.drdo.gov.in

### పీఎస్‌బీలో స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టులు..

**దేశవ్యాప్తంగా పీఎస్‌బీ శాఖల్లో స్పెషలిస్ట్ ఆఫీసర్ ఖాళీల భర్తీకి ఢిల్లీలోని పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్, హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.**

- **మొత్తం ఖాళీలు:** 213
- **పోస్టులు:** ఆఫీసర్, మేనేజర్, సీనియర్ మేనేజర్, చీఫ్ మేనేజర్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరి తేదీ:** సెప్టెంబర్ 29
- **వెబ్‌సైట్:**https://punjabandsindbank.co.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- పోటీపరీక్షల ప్రత్యేకం : కరెంట్ అఫైర్స్, పాలిటీ బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# కంచు విగ్రహాల తయారీకి ప్రసిద్ధి గాంచిన ప్రాంతం?

**సెప్టెంబర్ 21తరువాయి**

**106. బౌద్ధ మతం కాలక్రమంలో ఏ మతంలో కలిసిపోయిందని చరిత్రకారుల అభిప్రాయం?**
1) జైనం 2) హిందూ
3) వైష్ణవం 4) ఏదీకాదు

**107. తెలంగాణలో మాయాజాల కళాకారులుగా ఎవరిని పిలుస్తారు?**
1) శారదాకాండ్రు
2) ఒగ్గు కళాకారులు
3) తోటి కళాకారులు
4) విప్ర వినోదులు

**108. కింది జానపద కళాకారులకు సంబంధించి విశేషాలను సరిగా జత చేయండి.**

| | |
|---|---|
| 1. బుడబుక్కల వారు | ఎ. విచిత్ర వేషధారణతో యాచించే సంచార జాతి |
| 2. అసాదులు | బి. శూద్రకుల అర్చకులు |
| 3. డోలి కళాకారులు | సి. అడవుల్లో జీవించే కోయ జాతి |
| 4. పెద్దమ్మ కళాకారులు | డి. సంచార జాతికి చెందిన మహిళా కళాకారులు |

1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి 2) 1–బి, 2–డి, 3–ఎ, 4–సి
3) 1–సి, 2–ఎ, 3–బి, 4–డి 4) 1–బి, 2–సి, 3–ఎ, 4–డి

**109. నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో గిరిజనులు చేసే నృత్యం?**
1) గుస్సాడీ నృత్యం 2) పేరిణి
3) సిద్ధీ నృత్యం 4) రేల నృత్యం

**110. మిద్దె రాములు, చుక్క సత్తయ్య ఏ కళలో ప్రసిద్ధి చెందిన వ్యక్తులు?**
1) బుర్ర కథ 2) ఒగ్గు కథ
3) గుస్సాడీ నృత్యం 4) హరి కథ

**111. ఇత్తడి లోహంపై కళా ఖండాలు చెక్కే పెంబర్తి ఇత్తడి కళ ప్రపంచ ఖ్యాతి పొందింది. ఈ కళ పుట్టిన పెంబర్తి గ్రామం ఎక్కడ ఉంది?**
1) నల్లగొండ 2) కరీంనగర్
3) ఆదిలాబాద్ 4) జనగామ

**112. జతపరచండి.**

| | |
|---|---|
| 1. గద్వాల | ఎ. తుంగ చాపలు |
| 2. ఆదిలాబాద్ | బి. వెండి నగిషీలు |
| 3. కరీంనగర్ | సి. నిర్మల్ పెయింటింగ్స్ |
| 4. మహబూబ్‌నగర్ | డి. పట్టు పరిశ్రమ |

1) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
2) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
3) 1–సి, 2–ఎ, 3–బి, 4–డి
4) 1–బి, 2–డి, 3–ఎ, 4–సి

**113. సరికాని వ్యాఖ్యను గుర్తించండి.**
1) తెలంగాణ రైతుల నుంచి భూస్వాములు వసూలు చేసే వడ్డీని 'నాగు' అనేవారు
2) తెలంగాణలో నిజాం సొంత కమతంగా ఉండే భూమిని సర్ఖ్–ఎ–ఖాస్ అని పిలిచేవారు
3) తెలంగాణ రైతు ఉద్యమం మొదట వరంగల్ జిల్లాలో ప్రారంభమైంది
4) తెలంగాణలో నిజాం ప్రత్యక్ష పాలనలో 60 శాతం భూమి ఉండేది

**114. సరికాని వాక్యమేది?**
1) కరీంనగర్ జిల్లా 'చిరతల భజన'కు ప్రసిద్ధి చెందింది
2) 'నియోగ' పద్ధతి లంబాడీ తెగలో కనిపిస్తుంది
3) నవఖాశీల చిత్రకళ కుతుబ్‌షాహీల కాలంలో ప్రసిద్ధిలోకి వచ్చింది
4) పెరికజాతి పురాణాన్ని బండారు కళాకారులు చెబుతారు

**115. కింది వాటిని జత చేయండి.**

| | |
|---|---|
| 1. సీతాఫలాలు | ఎ. సారంగపూర్ |
| 2. నవారు కుటీర పరిశ్రమలు | బి. మహబూబ్ నగర్ జిల్లా |
| 3. చక్కెర | సి. మెదక్ జిల్లా |
| 4. సిద్ధాపూర్‌గా ప్రసిద్ధి | డి. వరంగల్ జిల్లా |

1) 1–బి, 2–డి, 3–ఎ, 4–సి
2) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
4) 1–సి, 2–ఎ, 3–బి, 4–డి

**116. పద్మశాలీల ఆది దేవత ఎవరు?**
1) మైసమ్మ 2) ఎల్లమ్మ
3) రేణుకమ్మ 4) పెద్దమ్మ

**117. జతపరచండి.**

| | |
|---|---|
| 1. లింబాద్రి గుట్టలు | ఎ. నిజామాబాద్ జిల్లా |
| 2. స్తంభాద్రి | బి. ఖమ్మం జిల్లా |
| 3. అక్షలి నగరం | సి. ఓరుగల్లు |
| 4. చెక్కబొమ్మలు | డి. నిర్మల్ నగరం |

1) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
2) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
3) 1–సి, 2–ఎ, 3–బి, 4–డి
4) 1–బి, 2–డి, 3–ఎ, 4–సి

**118. సరికాని వాక్యాన్ని గుర్తించండి.**
1) పదహారు జిల్లాలతో ఉన్న హైదరాబాద్ సంస్థానం యథాతథంగా హైదరాబాద్ రాష్ట్రంగా 1950, జనవరి 26న ఏర్పడింది
2) ఏపీ ఏర్పడినప్పుడు తెలంగాణలో ఏడు జిల్లాలు ఉన్నాయి
3) 1953, అక్టోబర్ 1న వరంగల్ జిల్లాను విభజించి ఖమ్మం జిల్లాను ఏర్పాటు చేశారు
4) 1978, ఆగస్టు 15న హైదరాబాద్‌ను విభజించి రంగారెడ్డి జిల్లాను ఏర్పాటు చేశారు

**119. ప్రతిపాదన ఎ: తెలంగాణ నైసర్గికంగా ఉప ఉష్ణ మండల ప్రాంతంగా ప్రసిద్ధి చెందింది**
**కారణం ఆర్: తెలంగాణ గాలిలో తేమ శాతం తక్కువగా ఉంటుంది. ఉష్ణోగ్రతలు జీవజాలం సాధారణ జీవనానికి అనుకూలంగా ఉంటుంది.**
1) ఎ, ఆర్ రెండు సరైనవే, ఆర్ ఎ కు సరైన వివరణ
2) ఎ, ఆర్ సరైనవే, కానీ ఆర్ ఎ కు సరైన వివరణ కాదు
3) ఎ సరైనది, ఆర్ తప్పు
4) ఎ తప్పు, ఆర్ సరైనది

**120. బోనాల పండుగ సందర్భంగా ప్రదర్శించే నృత్యం?**
1) గరగ నృత్యం 2) గుస్సాడీ నృత్యం
3) రేల రేలారే 4) సిద్ధీ నృత్యం

**121. గాజుల తయారీకి ప్రసిద్ధి గాంచిన నగరం?**
1) వరంగల్
2) కరీంనగర్
3) హైదరాబాద్
4) మహబూబ్‌నగర్

**122. జతపరచండి.**

| | |
|---|---|
| 1. ముత్యాలు | ఎ. అంకాపూర్ |
| 2. కాగితం తయారీ | బి. చందంపేట |
| 3. విత్తనాలు | సి. గద్వాల |
| 4. జరీ చీరలు | డి. కోరుట్ల |

1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3) 1–సి, 2–ఎ, 3–బి, 4–డి
4) 1–బి, 2–డి, 3–ఎ, 4–సి

**123. ప్రతిపాదన ఎ: తప్పెట గుళ్లు నృత్యాన్ని తప్పెటను ఛాతీపై పెట్టుకొని వాయిస్తూ చేస్తారు. ఈ నృత్యాన్ని పశువులు, గొర్రెల కాపరులు ప్రదర్శిస్తారు. ఇది పురుషులు మాత్రమే చేసే నృత్యం**
**కారణం ఆర్:** వరుణ దేవుడిని, గంగా దేవతను శాంతింపజేయడంలో భాగంగా తప్పెటగుళ్లు నృత్యం చేస్తారు.
1) ఎ, ఆర్ సరైనవి, ఆర్ ఎ కు సరైన వివరణ
2) ఎ, ఆర్ సరైనవి, ఆర్ ఎ కు సరైన వివరణ కాదు
3) ఎ సరైనది, ఆర్ తప్పు
4) ఎ తప్పు, ఆర్ సరైనది

**124. తెలంగాణలో పాలరాయి ఉత్పత్తికి ప్రసిద్ధి చెందిన ప్రాంతం?**
1) ఖమ్మం 2) ఆదిలాబాద్
3) నల్లగొండ 4) ఏదీకాదు

**125. చుక్కా సత్తయ్య ఏ జానపద రూపాల్లో ప్రసిద్ధి చెందినవారు?**
1) బుర్ర కథ 2) హరి కథ
3) ఒగ్గు కథ 4) జముకుల కథ

**126. 'సిల్క్ సిటీ ఆఫ్ తెలంగాణ' అని దేన్ని పిలుస్తారు?**
1) సిద్దిపేట 2) గద్వాల
3) పోచంపల్లి 4) నారాయణ పేట

**127. కంచు విగ్రహాల తయారీకి ప్రసిద్ధి గాంచిన ప్రాంతం?**
1) ఎలగందల్ (కరీంనగర్)
2) వరంగల్ జిల్లా
3) పెంబర్తి (జనగామ)
4) హైదరాబాద్‌లోని శిల్పారామం

**128. తెలంగాణ మొహర్రంను ప్రవేశపెట్టిన సుల్తాన్?**
1) అబ్దుల్ హసన్
2) షాజహాన్
3) కులీ కుతుబ్ షా
4) అబ్దుల్లా కుతుబ్‌షా

**129. చిత్రకళలో దక్కన్ శైలి సృష్టికర్త ఎవరు?**
1) మీర్ హసీం 2) మీర్ మోమీన్
3) గవాసీ 4) తబీయ

**130. గోండు జాతి పుట్టుపూర్వోత్తరాలను ఏ కళాకారులు గానం చేస్తూ ప్రదర్శిస్తారు?**
1) యానాది 2) జోళి
3) పర్ధాన్ 4) రంజు

**131. జతపరచండి.**

| | |
|---|---|
| 1. మొహర్రం | ఎ. పీర్ల పండగ |
| 2. రంజాన్ | బి. ఈదుల్ ఫితర్ |
| 3. బక్రీద్ | సి. ఈద్–ఉల్–అజా |
| 4. మహ్మద్ ప్రవక్త జన్మదినం | డి. మిలాద్–ఉన్–నబీ |

1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3) 1–సి, 2–ఎ, 3–బి, 4–డి
4) 1–బి, 2–డి, 3–ఎ, 4–సి

**132. కుతుబ్‌షాహీలు ఏ మతస్థులు?**
1) సున్నీ 2) షియా
3) సూఫీ 4) ఏదీకాదు

**133. జతపరచండి.**
1. సమ్మక్క–సారక్క జాతర ఎ. సిద్దిపేట జిల్లా
2. నాగోబా జాతర బి. మెదక్ జిల్లా
3. ఏడుపాయల జాతర సి. ఆదిలాబాద్ జిల్లా
4. కొమురవెల్లి మల్లన్న జాతర డి. ములుగు జిల్లా

1) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
2) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
3) 1–సి, 2–ఎ, 3–బి, 4–డి
4) 1–బి, 2–డి, 3–ఎ, 4–సి

**134. సమ్మక్క–సారక్క జాతరను ఎన్ని సంవత్సరాలకోసారి నిర్వహిస్తారు?**
1) 5 2) 2 3) 4 4) 3

**135. గుస్సాడీ నృత్యాన్ని ఏ పండగ సందర్భంగా ప్రదర్శిస్తారు?**
1) దీపావళి 2) సంక్రాంతి
3) ఉగాది 4) దసరా

**136. తెలంగాణలో సదర్ అనే ఉత్సవాన్ని ఏ పండగ సందర్భంగా నిర్వహిస్తారు?**
1) ఉగాది 2) దసరా
3) దీపావళి 4) సంక్రాంతి

**137. కింది వాటిని జతపరచండి.**
1. భీముని జలపాతం ఎ. కందికల్
2. ఉజ్జిలి జైన క్షేత్రం బి. కరీంనగర్ జిల్లా
3. బిజిగిరి షరీఫ్ హజ్రత్ దర్గా సి. నల్లగొండ జిల్లా
4. చిత్రగుప్తుడి ఆలయం డి. సీతానాగారం

1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3) 1–సి, 2–ఎ, 3–బి, 4–డి
4) 1–బి, 2–డి, 3–ఎ, 4–సి

**138. సరిగా జతపరచండి.**
1. ఇక్కత్ ఫ్యాబ్రిక్ ఎ. పోచంపల్లి
2. జరీ, నేత చీరలు బి. గద్వాల
3. గొల్లభామ చీరలు సి. సిద్దిపేట
4. సిల్వర్ ఫిలిగ్రీ డి. కరీంనగర్ జిల్లా

1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3) 1–సి, 2–ఎ, 3–బి, 4–డి
4) 1–బి, 2–డి, 3–ఎ, 4–సి

**139. ప్రతిపాదన ఎ: యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలంలోని పుట్టపాక తేలియా రుమాల్‌ను తయారు చేయడంలో ప్రసిద్ధి పొందింది.**
**కారణం ఆర్:** పుట్టపాక తేలియా రుమాల్‌కు 2019–20లో భౌగోళిక గుర్తింపు లభించింది.
1) ఎ, ఆర్ సరైనవి, ఆర్ ఎ కు సరైన వివరణ
2) ఎ, ఆర్ సరైనవి, ఆర్ ఎ కు సరైన వివరణ కాదు
3) ఎ సరైనది, ఆర్ తప్పు
4) ఎ తప్పు, ఆర్ సరైనది

**140. మాదిగల నృత్య కళ ఏది?**
1) ఉరుముల నృత్యం
2) వీర నాట్యం
3) చిందు భాగవతం
4) గరగ నృత్యం

గ్రూప్స్ ప్రత్యేకం
ప్రాక్టీస్ బిట్స్

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 106. 2 | 107. 4 | 108. 1 | 109. 1 |
| 110. 2 | 111. 4 | 112. 1 | 113. 3 |
| 114. 3 | 115. 1 | 116. 2 | 117. 2 |
| 118. 2 | 119. 1 | 120. 1 | 121. 3 |
| 122. 4 | 123. 1 | 124. 1 | 125. 1 |
| 126. 3 | 127. 4 | 128. 3 | 129. 1 |
| 130. 3 | 131. 1 | 132. 2 | 133. 1 |
| 134. 2 | 135. 1 | 136. 3 | 137. 2 |
| 138. 1 | 139. 2 | 140. 3 | |

**సత్యప్రకాశ్**
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్